# ప్రగతిని చూడండి.. ఆశీర్వదించండి

ఆగం కావద్దు..
ఆలోచించి ఓటు వేయాలి

**అభివృద్ధికి బాటలు వేసుకున్నాం.. మరోసారి ఆశీర్వదించండి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మకండి

కందుకూరు. నవంబర్ 22 : ప్రగతిని చూసి ఆశీర్వదించండి.. ఆగం కావద్దు.. ఆలోచించి మరోసారి ఆశీర్వదిస్తే సేవకురాలిగా పని చేస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. దెబ్బడ గూడ గ్రామం నుంచి కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నుంచి దాదాపుగా 100మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పిన అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో జోరుగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని కోరారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ జిట్టె రాజేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆర్కేపురం, నవంబర్ 22 : మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి చేపట్టిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రయోజనం పొందిన వారి ఆశీర్వాదాలే సబితాఇంద్రారెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు చామల శైలజారెడ్డి తెలిపారు. బుధవారం ఆర్కేపురం డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళారెడ్డి తదితరులు ఉన్నారు.

**సబితా ఇంద్రారెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి**

మహేశ్వరం, నవంబర్ 22: మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం తుమ్మలూరు గ్రామంలో ఉప సర్పంచ్ కటికల శ్రీహరి ముదిరాజ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బుసగల్ల జంగయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మహేశ్వరంలో..**

మంత్రి సబిత ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం యూత్ అధ్యక్షుడు కర్రోళ్ల చందు ముదిరాజ్ తెలిపారు. బుధవారం మహేశ్వరం గ్రామంలో 1,2వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్నాటి మనోహర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ఆదరించి మంత్రి సబిత ఇంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కూనయాదయ్య, నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, కాకి కుమార్, కటికల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సరూర్‌నగర్ పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**


ఆర్కేపురం, నవంబర్ 22: తెలంగాణ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. బుధవారం ఆర్కేపురం డివిజన్ రామకృష్ణాపురం కాలనీకి చెందిన పలువురు మహిళలు మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారిలో విద్యారెడ్డి, ప్రమీల, రమాదేవి, లతాదేవి, కల్పన, జ్యోతి, సుజాత, స్వప్న, రమ్య, రమ, గోపాల్‌రెడ్డి, హరీశ్, శ్యాంసుందర్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.



తుమ్మలూరు గ్రామంలో ప్రచారం చేస్తున్న రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి



మహేశ్వరం గ్రామంలో 1,2వ వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు కర్రోళ్ల చందు ముదిరాజ్, సీనియర్ నాయకుడు కర్నాటి మనోహర్ తదితరులు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో మురుకుంట్ల అరవింద్‌శర్మ



కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్‌కు విజ్ఞప్తి చేస్తున్న చామల శైలజారెడ్డి, తదితరులు



బుద్ధి మాంద్యత దివ్యాంగుల నవదర్శన్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలో పాల్గొన్న జగదీశ్వర్, మాధ్యూ అబ్రహం

## కాథలిక్ అసోసియేషన్ నిబద్ధత వెలకట్టలేనిది

- మాజీ ఐఏఎస్ జగదీశ్వర్
- దివ్యాంగులకు నవదర్శన్ ప్రాజెక్ట్ ఆవిష్కరణ

ఆర్కేపురం, నవంబర్ 22 : తెలంగాణ రాష్ట్రంలో మేధో వైకల్యం ఉన్న పిల్లలకు సాధికారత కల్పించేందుకు కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (చాయ్) చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మాజీ ఐఏఎస్ అధికారి జగదీశ్వర్ అన్నారు. వి-గార్డ్ సహకారంతో చాయ్ ఆధ్వర్యంలో నవదర్శన్ ప్రాజెక్ట్‌ను బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ ద్వారా వచ్చే మూడు సంవత్సరాల్లో 10 ప్రత్యేక పాఠశాలల నుంచి 1000 మంది మేధో వైకల్యం ఉన్న పిల్లలు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వి-గార్డ్ మాధ్యూ అబ్రహం మాట్లాడుతూ.. తెలంగాణలో మేధో వైకల్యం ఉన్న పిల్లల జీవితాల్లో సానుకూల మార్పు, చేరికను పెంపొందించడానికి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.మోతీ, శ్రీకుమార్, ఆంటోనీ సెబాస్టియన్, బాబు ఆరావల్, ప్రదీప్, విశాల్‌గుప్తా, రాజు, సోమశేఖర్, వెంకట్రావు, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం.. తల్లీబిడ్డ సురక్షితం



కందుకూరు. నవంబర్ 22 : 108 వాహనంలో ఓ మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. కందుకూరు గ్రామానికి చెందిన అనూష బుధవారం పురిటి నొప్పులతో ఇబ్బందులు పడుతుండగా కుటుంబీకులు 108కు సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడకి చేరుకున్న ఈఎంటీ కల్యాణ్, సిబ్బంది సదరు మహిళను ఆస్పత్రికి తరలిస్తుండగా.. పురిటి నొప్పులు అధికం కావడంతో 108వాహనంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు సురక్షితంగా ఉన్నట్లు 108 సుబ్బంది తెలిపారు.



పెట్రోల్ బంక్‌ల్లో విడిగా పెట్రోల్ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించారు.

కందుకూరు, నవంబర్ 22